పోలీస్ ఫ్యామిలీ క్వార్టర్స్‌లో గణేశ్ నిమజ్జన వేడుకలు

గణేశ్ నిమజ్జనంలో పాల్గొన్న సీపీ సునీల్‌దత్

మామిళ్లగూడెం, సెప్టెంబర్ 18: గణేశ్ నవరాత్రి ఉత్సవాల అనంతరం పోలీస్ ఫ్యామీలి క్వార్టర్స్‌లోని వినాయక నిమజ్జన కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను సీపీ సునీల్‌దత్ ప్రారంభించారు. ఫ్యామీలి క్వార్టర్స్‌లో నిర్వహించిన శోభాయాత్రకు పోలీస్ కుటుంబాలతో పాటు కృష్ణప్రసాద్ మెమోరియల్ పాఠశాల విద్యార్థులు, శిక్షణ కానిస్టేబుళ్లు హాజరయ్యారు. అనంతరం ప్రకాశ్‌నగర్ మున్నేరు వద్ద గణనాథుడిని నిమజ్జనం చేశారు. ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, ఆర్ఐలు కామరాజు, నాగేశ్వరరావు, సాంబశివరావు, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎక్స్‌గ్రేషియా చెక్కుల అందజేత

మామిళ్లగూడెం, సెప్టెంబర్ 18: పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ ఇటీవల మరణించిన బాధిత కుటుంబాలకు మంజూరైన ఎక్స్‌గ్రేషియా చెక్కులను సీపీ సునీల్‌దత్ బుధవారం తన కార్యాలయంలో పంపిణీ చేశారు. ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు నిర్వహిస్తూ మరణించిన హెడ్ కానిస్టేబుల్ ఆర్.కోటేశ్వరరావు కుటుంబ సభ్యులకు రూ.7,99, 895, సత్తుపల్లి పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తూ మరణించిన కానిస్టేబుల్ టీ.బాబు కుటుంబ సభ్యులకు రూ.7,54,301 భద్రతా ఎక్స్‌గ్రేషియా చెక్కులను అందించారు.

అంగన్‌వాడీల పర్యవేక్షణ పక్కాగా ఉండాలి

సంక్షేమ శాఖ అధికారుల సమీక్షలో అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

మామిళ్లగూడెం, సెప్టెంబర్ 18: జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును అధికారులు పకడ్బందీగా పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యక్రమాలపై ఆ శాఖ అధికారులతో కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడారు. పోషకాహార లోపం, అతి తీవ్ర పోషకాహార లోపం ఉన్న పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందుతున్న సేవల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇకపై ప్రతి నెలా మొదటి, చివరి వారాల్లో సమీక్షలు నిర్వహిస్తామని అన్నారు. సంబంధిత అధికారులు పూర్తి నివేదికలతో రావాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీలు చేపట్టనున్నట్లు తెలిపారు. వరదల కారణంగా దెబ్బతిన్న అంగన్‌వాడీ కేంద్రాల నష్టంపై పూర్తి నివేదికలు సమర్పించాలని సూచించారు. జిల్లా సంక్షేమాధికారి రాంగోపాల్‌రెడ్డి, సీడీపీవోలు, ఏసీడీపీవోలు, సూపర్‌వైజర్లు. డీసీపీవో విష్ణువందన తదితరులు పాల్గొన్నారు.

వైద్యశాల, పాఠశాలను సందర్శించిన అదనపు కలెక్టర్

ముదిగొండ, సెప్టెంబర్ 18 : మండలంలో ఆకస్మికంగా పర్యటించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ ముదిగొండ వైద్యశాల, పాఠశాలను సందర్శించారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీతోపాటు గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని సందర్శించారు. ఆస్పత్రి ఆవరణను పరిశీలించి రోగులతో మాట్లాడి వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ముత్తారం ప్రైమరీ స్కూల్ విద్యార్థులతో కలిసి నేలపై కూర్చుని భోజనం చేశారు. వైద్యాధికారి అరుణాదేవి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థికి ఆర్థిక సాయం

మామిళ్లగూడెం, సెప్టెంబర్ 18: ప్రతిభ కలిగిన నిరుపేద విద్యార్థికి పరిశీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ బాధ్యులు ఆర్థిక సాయం అందించారు. వైరాకు చెందిన షేక్ బాబర్ ఇంజినీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. అతడి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేదని తెలియడంతో ట్రస్టు బాధ్యులు ట్రస్ట్ ద్వారా రూ.15 వేల ఆర్థిక సాయాన్ని కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ శ్రీజ ద్వారా సదరు విద్యార్థికి చెక్కు అందజేశారు.

బీఆర్ఎస్ కార్యకర్త ఇంటిపై కాంగ్రెస్ దాడి

ఖమ్మంలో అర్ధరాత్రి ఇంట్లోకి చొరబడి విధ్వంసం

పార్టీ మారనందుకేనంటూ బాధితుడు వినయ్ ఆవేదన

బీఆర్ఎస్ కార్యకర్త ఫిర్యాదు చేసినా తీసుకోని పోలీసులు

పైగా అతడిపై కేసుకు తెల్ల కాగితంపై సంతకం సేకరణ

ఎట్టకేలకు విచారణ.. నలుగురిపైనే కేసు నమోదు..

అసలు సూత్రధారులను తప్పించారంటున్న బాధితుడు

కాంగ్రెస్ కార్యకర్తల విధ్వంసంలో ధ్వంసమైన ఫర్నీచర్, గృహోపకరణాలు

రఘునాథపాలెం, సెప్టెంబర్ 18: ఖమ్మంలో కాంగ్రెస్ నాయకుల అగడాలు పేట్రేగిపోతున్నాయి. పార్టీ మారాలంటూ బీఆర్ఎస్ కార్యకర్తలను తీవ్రంగా వేధిస్తున్నారు. మారకుంటే సామ దాన భేద దండోపాయాలు ప్రయోగిస్తున్నారు. దాడులకు, కేసులకు తెగబడుతున్నారు. ఖమ్మం నగరానికి చెందిన ఓ బీఆర్ఎస్ కార్యకర్త విషయంలోనూ కాంగ్రెస్ నాయకులు ఇదే రీతిన వ్యవహరించారు. కాంగ్రెస్‌లోకి చేరకపోవడంతో అక్రమ కేసులు బనాయించారు. దారిలోకి తెచ్చుకోవాలనే ఉద్దేశంతో ఇంట్లోకి చొరబడి విధ్వంసం సృష్టించారు. ఇంట్లోని వస్తువులను పూర్తిగా ధ్వంసం చేశారు. నగరంలో మంగళవారం రాత్రి కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ కార్యకర్త ఇంటిపై దాడి చేసిన ఈ ఘటన కాలనీవాసులను తీవ్ర భయాందోళనకు గురిచేసింది. బాధితుడు చిటిక వినయ్ కథనం ప్రకారం..

బీఆర్ఎస్ కార్యకర్త అయిన చిటిక వినయ్ ఖమ్మం దానవాయిగూడెం 9వ వీధిలో నివసిస్తున్నాడు. అయితే బీఆర్ఎస్‌ను వీడి తమ పార్టీలో చేరాలంటూ కాంగ్రెస్ నాయకులు ఆరు నెలలుగా ఇతడిపై ఒత్తిడి చేస్తున్నారు. అతడు నిరాకరించడంతో వేధింపులకు గురి చేస్తూ అక్రమ కేసులు పెడుతున్నారు. ఈ క్రమంలో కాలనీలోని వినాయక మండపం వద్ద సోమవారం కొందరు యువకులు ఘర్షణ పడి దాడులు చేసుకున్నారు. అయితే వినయ్ ప్రమేయంతోనే ఆ దాడులు జరిగినట్లు అదే కాలనీకి చెందిన కొందరు వ్యక్తులు మరుసటి రోజైన మంగళవారం ఖానాపురం హవేలీ పోలీస్‌స్టేషన్‌లో తప్పుడు ఫిర్యాదు చేశారు. దీని విచారణ కోసం పోలీసులు ఫోన్ చేసి పిలవడంతో మంగళవారం వినయ్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాడు. అయితే రాత్రి అయినా వినయ్ ఇంటికి రాకపోవడంతో భయాందోళన చెందిన అతడి కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేరనే విషయాన్ని తెలుసుకున్న అదే కాలనీకి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు పాసిని కృష్ణగౌడ్, సందీప్, ఈశ్వర్, సైదా, కిన్నెర మణి, సురేందర్‌లు వెంటనే వినయ్ ఇంట్లోకి చొరబడ్డారు. ఇంట్లోని వస్తువులను పూర్తిగా ధ్వంసం చేశారు. అదే సమయంలో పోలీస్‌స్టేషన్‌లో ఉన్న వినయ్‌కి స్థానికులు సమాచారం అందించారు. వెంటనే తన ఇంటి వద్ద జరుగుతున్న తీరును పోలీసులకు తెలియజేశాడు. మంత్రి పొంగులేటి అనుయాయులైన పాసిని కృష్ణగౌడ్, సందీప్, ఈశ్వర్, సైదా, కిన్నెర మణి, సురేందర్‌లు తన ఇంటిపై దాడి చేసి గృహోపకరణాలు ధ్వంసం చేశారని, నగదు, బంగారం దోచుకెళ్లారని చెప్పాడు. తరువాత సీఐ భానుప్రకాశ్.. తన సిబ్బందితో కలిసి వినయ్ ఇంటికి వెళ్లారు. కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన విధ్వంసాన్ని ప్రత్యక్షంగా చూశారు. అయితే దీనిపై తనకు న్యాయం చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వినయ్ ఫిర్యాదు చేస్తే సీఐ కనీసం ఆ ఫిర్యాదు తీసుకోలేదు. పైగా వినయ్‌పైనే కేసు పెట్టాలనే ఉద్దేశంతో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు ఖాళీ కాగితం తీసుకొచ్చి వినయ్‌తో బలవంతంగా సంతకం తీసుకున్నాడు.

అసలు సూత్రధారులను వదిలేశారు : చిటిక వినయ్

మా ఇంటిపై దాడికి పాల్పడిన వారిలో అసలు సూత్రధారులను పోలీసులు వదిలేశారు. కేవలం నలుగురిపైనే కేసు నమోదు చేశారు. దాడి చేసిన వారిలో పాసిని కృష్ణగౌడ్ ప్రధానం. తరువాతి వరుసలో ఉండాల్సిన సురేందర్‌ను కేసు నుంచి తప్పించారు. ఆ ఇద్దరిని తప్పించడంలో మంత్రి పొంగులేటి ప్రమేయం ఉంది.

వినయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశాం..
-భానుప్రకాశ్, సీఐ, ఖానాపురం హవేలీ స్టేషన్

చిటిక వినయ్ ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టాం. దాడికి బాధ్యులైన నలుగురిపై కేసు నమోదు చేశాం. వినయ్ ఇంటిపై దాడి అనంతరం ప్రత్యక్షంగా వెళ్లి పరిశీలించాను. విచారణ పూర్తయిన అనంతరం సందీప్, ఈశ్వర్, సైదా, కిన్నెర మణిలపై కేసు నమోదు చేశాం.

'ప్రజాపాలన' కౌంటర్ల పరిశీలన

ఖమ్మం వ్యవసాయం, సెప్టెంబర్ 18: కేఎంసీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కౌంటర్లను కేఎంసీ కమిషనర్ అభిషేక్ బుధవారం పరిశీలించారు. ఏయే పథకాలకు ఎలాంటి దరఖాస్తులు తీసుకుంటున్నారో, ఏ సమయం నుంచి ఏ సమయం వరకు సిబ్బంది అందుబాటులో ఉంటున్నారో అనే అంశాల గురించి ఆయా కౌంటర్ల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం దరఖాస్తుదారులతోనూ మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అదే విధంగా వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల సహాయార్థం ఏర్పాటు చేసిన కౌంటర్లను కూడా కమిషనర్ పరిశీలించారు.

కౌంటర్లను పరిశీలిస్తున్న కేఎంసీ కమిషనర్

BOX OFFICE
SHIVATHANDAVAME
4వ వారం
శనివారం
సుదర్శన్
35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.30
SVC పండిత - ఆర్.సి.పురం 11.00,2.30,6.15,9.30
శ్రీసాయిరామ్ ఎ/సి - మల్కాజ్‌గిరి 2.30,9.30
PRASADS ఐమాక్స్ 5.05,10.15
Large Screen: 11.35,2.45,8.05
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 11.40,7.00,10.35
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.15,4.45,11.00PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,1.40,7.25,11.00
PVR నెక్షస్ మాల్ - కూకట్‌పల్లి 10.05,1.10,4.35,7.25,10.50
PVR గలేరియా - పంజాగుట్ట 10.05,1.00,7.25,11.00
PVR పీవీఆర్ - మూసారంబాగ్ 10.25,1.40,7.25,11.00
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 1.00,4.30,11.00PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.10,7.20,10.55PM
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 10.00,7.20,10.20PM
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి 10.30,4.30,7.30PM
వెంకటరమణ కాంప్లెక్స్ - కాచిగూడ 11.00,2.30,6.00,9.30
ఏషియన్ లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
సాయిరామ్ ఎ/సి - ఖమ్మం 11.45,2.45,6.45,9.45
నటరాజ్ 70 ఎ/సి - నిజామాబాద్ 11.45,2.45,6.45,9.45
ఏషియన్ ముక్తా శ్రీనివాస - కరీంనగర్ 10.30,2.00,6.00,9.00
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్ 11.00,2.00,6.00,9.00
ఏషియన్ ఉషాప్రసాద్ - నిజామాబాద్ 11.15,2.30,6.15,9.45
CCPL - మల్కాజ్‌గిరి 10.00,4.50,7.30PM
డి.ఎల్.ఎఫ్ -